

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 6 | మే | 2025 | పేజీలు : 19




# ఛీ...ఛీ

## కుళ్లిన మాంసపు ఉత్పత్తులు...

కాలం చెల్లిన ఐస్ క్రీములు...

ఫంగస్ తో కూడుకున్న కాలిఫ్లవర్, క్యాబేజీ,

హనుమకొండ జిల్లాలో పలు రెస్టారెంట్ లో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక దాడుల్లో లభ్యమైన ఆహార పదార్థాలు

ఫుడ్ అండ్ ఫైర్, ల్యాండ్ మార్క్ రెస్టారెంట్లకు నోటీసులు జారీ



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 0 5, మేజర్ న్యూస్ సూర్య: ఛి ... చీ ... కుళ్ళిన మాంసపు ఉత్పత్తులు... హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్... కాలం చెల్లిన ఐస్ క్రీములు... మిగతా 2లో..

# వల్లెంకుంట ఇసుక క్వారీలో నయా దందా..!

గత ఏడాది ఇసుక అమ్ముతున్నామంటూ బుకాయింపు

ఇప్పుడే క్వారీలోకి వేస్తున్న రోడ్డు

లారీల వద్ద రూ.2 వేలు వసూలు

మల్హర్, మే 05 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వల్లెం కుంట (అడవి సోమనపల్లి) ఇసుక క్వారీలో నయా దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. గత ఏడాది ఇసుక క్వారీలో ఇసుక మిగిలిందంటూ అమ్మకాలు చేపడుతున్నారు. ఇందులో పెద్దపెల్లి జిల్లా అడవి సోమన్ పెల్లి క్వారీ ఇసుకను వల్లెంకుంట పేరు మీద అమ్మకాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ దందా గత రెండు రోజుల నుండి కొనసాగుతున్న టిజిఎండిసి అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది చాలదా అంటూ లారీల వద్ద నుండి లోడింగ్ కోసం అదనంగా రూ.1000 నుంచి మిగతా 2లో..

## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, ఇతర దేశస్థులను బహిష్కరించాలి

బిజేపి ఆధ్వర్యంలో కలెక్టర్, సిపి కి మెమోరాండం

2 లో






4 లో

## ఎన్ కౌంటర్లతో సమస్య పరిష్కారం కాదు

ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి

రాజకీయాలకతీతంగా సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## సామ్రాజ్యలక్ష్మిగా శ్రీ భద్రకాళి అమ్మవారు



2 లో



## సామ్రాజ్యలక్ష్మిగా శ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, మే 0 5 ,మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారికి గందోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంకాలం సాలభంజిక వాహనంపై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మిగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి చందనోత్సవం జరపడం వల్ల భక్తులకు శ్వాసకోశ, చర్మ సంబంధమైన ఎలాంటి రుగ్మతలు ఉండవని ఆలయ అర్చకులు తెలిపారు. సాలభంజిక వాహనం మీద 32 మంది దేవకన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్తరమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞానత్వాన్ని తెలుపుతుందని, సాలభంజిక వాహనం మీద సేవింప బడుతున్న అమ్మవారిని దర్శిస్తే సకల శక్తులు సమకూర్తాయని, విద్య ,ఐశ్వర్యం, పరాక్రమం , అధికారం అన్ని సమకూరుతాయని తెలిపారు. సామ్రాజ్యైశ్వర్యం కలుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ , చల్లని తాగునీరు అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈవో శేషు భారతి పర్యవేక్షించారు.

## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, ఇతర దేశస్థులను బహిష్కరించాలి

**బిజేపి ఆధ్వర్యంలో కలెక్టర్, సిపి కి మెమోరాండం**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 05, మేజర్ న్యూస్: భారత దేశంలో అక్రమంగా నివాసిస్తున్న పాకిస్తాన్, ఇతర దేశస్థులను బహిష్కరించేందుకు తక్షణ మే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజేపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రావు పద్మ లు మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతం జరిగిన పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్లి పోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో బంగ్లాదేశ్ నుండి వచ్చి అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను , ఇతర విదేశీ పౌరులను గుర్తించి వెంటనే వారిని వారి స్వదేశానికి తిరిగి పంపించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుజ్జ సత్యనారాయణ, దొంతి దేవేందర్ రెడ్డి, ఆకుల శ్రీకాంత్ పటేల్, నర్మెట్ట శ్రీనివాస్ రావు, మాలోతు నాను నాయక్, గుజ్జుల మహేందర్ రెడ్డి, మత్త రాజశేఖర్ రెడ్డి, రాంబాబు, సంద్ర మధు, రత్న లక్ష్మి, కోండం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వల్లెంకుంట ఇసుక క్వారీలో

# నయా దందా.!





మొదటి పేజీ తరువాయి..

రూ. 2000 వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు తెలుపుతున్నారు. ఈ క్వారీలో ఈ ఏడాది జనవరిలోనే డంపింగ్ ప్రారంభించినట్లు అధికార రికార్డులో చూపుతున్నారు. అయితే ఇసుక తీసేందుకు ఇప్పుడే క్వారీలో రోడ్డు వేయడం గమనార్హం. ఈ క్వారీ భూపాలపల్లి జిల్లాలో ఉండగా నిర్వహణ పెద్దపల్లి నుండి కొనసాగుతూ ఉండడంతోనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఈ క్వారీపై విచారణ చేపడితే మరిన్ని ఆసక్తికరమైన విషయాలు బయటకు రానున్నాయి. అలాగే ఈ క్వారీలో రోడ్డు వేసేందుకు పక్కనే ఉన్న అటవీ భూమి నుండి ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఎర్రమట్టిని యథేచ్ఛగా తరలిస్తున్న అటు రెవెన్యూ, ఇటు అటవీశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్పా పట్టించుకున్న దాఖలాలు లేవు.

# ఛి ...ఛీ...

## కుళ్ళిన మాంసపు ఉత్పత్తులు...

మొదటి పేజీ తరువాయి..

పాల ప్యాకెట్లు... మసాలాపొడులు.. ఫంగస్ తో కూడుకున్న కాలిఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయలను రెస్టారెంట్ ల పై అధికారులు ఆకస్మిక జరిపిన దాడుల్లో గుర్తించి రెస్టారెంట్లకు నోటీసు జారీ చేసిన సంఘటన సోమవారం హనుమకొండ జిల్లాలో చోటు చేసుకుంది.తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీషికలతో కూడిన బృందం హనుమకొండ పట్టణంలో గల ఫుడ్ ఆన్ ఫైర్, ల్యాండ్ మార్క్ రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్ల నందు వంట గది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, మురికితో దుర్వాసన కలిగిన రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయక పోవడం, సుమారు 45వేల రూపాయల విలువ కలిగిన 32 కిలోల



నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ కాలం చెల్లిన ఐస్ క్రీములు, పాల ప్యాకెట్లు, మసాలాపొడులు, లేబుల్ డిఫెకట్స్ కలిగిన కార్న్,కొబ్బరి పొడి ,ఇతర ఆహార ముడి సరుకులు, ఫంగస్ తో కూడుకున్న కాలీఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయలను అధికారులు గుర్తించారు. బిర్యానీ , ఇతర ప్రాసెస్డ్ ఫుడ్స్ తయారీలో మోతాదును మించి హానికర రసాయనాలతో కూడిన రంగులను వాడటం,హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి కప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ ఎస్ 2006, చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు. అనుమానిక శాంపిలను సేకరించి హైదరాబాద్ లో గల ల్యాబ్ కి పంపించినట్లు తెలిపారు. నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ రకమైన ప్రజా రోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరించారు. లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ఆహారాన్ని తయారు చేసి, నిలువ చేసి,రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను మరియు ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని పేర్కొన్నారు. సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన చల్లా



గీసుగొండ మే 05 మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గోపగాని దేవేందర్,పండుగ మధులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును బాధితుడిని అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,గ్రామ ఇంచార్జి గుర్రం రఘు,మండల బిఆర్ఎస్ నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి, బోడకుంట్ల ప్రకాష్,జయపాల్ రెడ్డి,పోగుల యోగేందర్, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### గీసుగొండ జూనియర్ కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపల్ - చందా రమణకర్



గీసుగొండ మే 5 మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఇంటర్ ఫలితాల్లో ఫెయిలైన విద్యార్థులకు,ఇంప్రూవ్ మెంట్ రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు గీసుగొండ జూనియర్ కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపల్ చందా రమణకర్ ఒక ప్రకటనలో తెలిపారు.మే ఒకటో తేదీ నుంచి తరగతులు ప్రారంభ మయ్యాయని,ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి తరగతులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.మే 22 నుంచి ప్రారంభమయ్యే అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఫెయిలైన విద్యార్థులపై.. ఆయా సబ్జెక్టులు బోధించే లెక్చరర్లు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గీసుగొండ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్ఐ రమేష్ బాబు

### ఎండ తీవ్రత తట్టుకునేందుకు మంచినీరు ఎక్కువ తాగాలి




నెల్లికుదురు మే 5 మేజర్ న్యూస్(సూర్య): వేసవి ఎండలలోఎండ తీవ్రతను తట్టుకోవడానికి తరచూ నీరు తాగడం మంచిదని ఎస్ఐ రమేష్ బాబు అన్నారు.సోమవారంమండల కేంద్రంలో స్టేషన్ ఆపోజిట్ పోలీసు శాఖ ఆధ్వర్యంలోచలివేంద్రం ఏర్పాటు చేసిఎస్సై కుటుంబ సభ్యులతోకలసి ప్రారంభించారు. అనంతరంవారు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున అత్యవసరమైతేతప్ప బయట తిరగొద్దని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చినవారు బస్టాండ్ కు వెళ్లే వారికి వీలైనన్ని ఎక్కువసార్లునీరు తాగాలనిసూచించారు.ఈ కార్యక్రమంలోపోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### భారీ అగ్ని ప్రమాదం జరిగిన ఇప్పటి వరకు స్పందించని వ్యవసాయ అధికారులు

### మొగిలిచర్ల అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ మే 05 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలిచెర్ల శివారులో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న చేలు,ధాన్యాన్ని పరిశీలించి,రైతులతో మాట్లాడి ఓదార్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రమాదవశాత్తూ





జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురి రైతులకు చెందిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతయ్యాయని,సుమారు 40 ఎకరాలకు మంటలు విస్తరించి రూ.20లక్షల విలువచేసే పంట బూడిద అయిందన్నారు.ఆరుగాలం కష్టం చేస్తే చేతికి వచ్చిన పంట కళ్ళముందే బుగ్గిపాలవుతే ఆ రైతు పరిస్థితి ఎలా ఉంటుందో ఈ ప్రభుత్వం ఆలోచించాలన్నారు.ఈ ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తే నేడు ఈ రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని,ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.ఇంత పెద్ద అగ్నిప్రమాదం జరిగితే ఇంతవరకు వ్యవసాయం అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించలేదని రైతులు వాపోతున్నారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటనలకు తావులేదని అన్నారు.రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కల్లు తెరిచి అగ్నిప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటలు వివరాలు సేకరించి ఆ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## తండాకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయాలి

### సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్



భూపాలపల్లి, రూరల్ మే 05 మేజర్ న్యూస్ సూర్య : తండాకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయాలని గుగులోత్ సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తండాలను నూతన గ్రామ పంచాయతీలు చేయడం జరిగిందని అందులో భాగంగా గొల్ల బుద్ధారం నుండి లంబడి తండా విడిపోయి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. అప్పటినుండి తండాకు జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వహణకు ఫీల్ అసిస్టెంట్ పోస్టు మంజూరు చేయలేదని దానివల్ల ఉపాధి కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే తండాకు ఫీల్ అసిస్టెంట్ పోస్ట నుు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో పేర్కొనగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సంతోష్ నాయక్ తెలిపారు.



## ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 05 మేజర్ న్యూస్: ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారంజిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో బాగంగా ఎస్పీ వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 16 పిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకం ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలన్నారు. డ్రగ్స్,మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బాధితుల సమస్యలు సత్వరంగా పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## కోటగుళ్లలో హనుమాన్ మాలాధారణ భక్తుల పూజలు



గణపురం రూరల్ మే 05 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ లో సోమవారం పర్వదినం సందర్భంగా శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయ కుటీరం హనుమాన్ మాలాధారణ భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట గణపతి, నందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.



## శర వేగంగా బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

జనగామ అర్బన్, మే 0 5 ,మేజర్ న్యూస్ సూర్య: పట్టణ ప్రజలకు తొందరలో బతుకమ్మ కుంట ఆహ్లాద కరంగా మారనుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మున్సిపల్ నిధుల నుండికోటి 50 లక్షలతో మొదలుపెట్టిన అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బతుకమ్మ కుంట పూడికతీత పనులు దాదాపు అయిపోవచ్చా యనిదింతో భూగర్భ జల వనరులు పెరగడమే కాక,చెరువు కూడా చాలా పరిశుభ్రం గా కనపడుతుందన్నారు. బతుకమ్మ కుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనుల పైన కలెక్టర్ సమీక్షించడం తో పాటు పలు దఫాలుగా బతుకమ్మ చెరువు ను సందర్శించి అభివృద్ధి పనుల ను ప్రత్యక్షంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయడం వల్ల దాదాపు ఒక నెల రోజుల్లో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు పూర్తి కావడమే కాకుండా స్థానికులకు మంచి ఆహ్లాద కరమైన వాతావరణం లభించనుంది. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకునేందుకు వీలు కలగడం తో పాటు, సాయంత్రం వేళ లైటింగ్,చిన్న పిల్లలకు చక్కటి ఆటస్థలం అందుబాటులో కి రానుంది



# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### ప్రజావాణిలో 45 ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి మే 5 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 14, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత



అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# ఎన్ కౌంటర్లతో సమస్య పరిష్కారం కాదు

### ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

### కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి

### రాజకీయాలకతీతంగా సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

### మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, మే 05 ,మేజర్ న్యూస్(సూర్య): ఎన్ కౌంటర్లతో సమస్య పరిష్కారం కాదని కేంద్ర ప్రభుత్వం చర్చలకు ముందుకు రావాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబందించిన 111మంది లబ్ధిదారులకు 38లక్షల 22వేల 500 రూపాయల విలుగల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ది పొందాలి అనుకునే వారు నేరుగా తనను కానీ, తన కార్యాలయంలో గాని సంప్రదించాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు, అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.తాను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడానికి, అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తున్నానన్నారు. నియోజకవర్గానికి 3వేల 500ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వాటికీ సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుందని అన్నారు. మన నియోజకవర్గానికి అదనంగా మరో 1500ఇల్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరడంతో అందుకు సీఎం స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 600అడుగులకు మించకుండా కట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రచారం చేసుకొని లక్ష ఇల్లు కూడా కట్టలేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని అన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వేలేరు మండలం పీచరలో 132/33 కేవి సబ్ స్టేషన్ ను 24కోట్లతో నిర్మాణం అవుతుందని మరో మూడు నెలలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీనితో పాటు ధర్మసాగర్ మండలం రాయగూడెం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, జఫర్ గడ్ మండలం సాగరం, చిల్పూర్ మండలం కొండాపూర్, చిల్పూర్ మండలం లింగంపల్లి 33/11కేవి సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నట్లు మొత్తం దాదాపు 35కోట్లతో నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు రాకుండా పనులు చేపట్టినట్లు వివరించారు. అలాగే సీఆర్ఆర్ గ్రాంట్ కింద 14కోట్లతో నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టినట్లు ఇవి జూన్ లోపు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు





కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో సన్నాలకు 500బోనస్ అందిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల మన్ననలు పొందుతున్న పథకం సన్న బియ్యం పంపిణీ పథకమని కొనియాడారు. పేద ప్రజల కడుపు నింపుతూ, సంతృప్తి నిచ్చే పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పేద ప్రజల సంక్షేమంలో వెనక్కి తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి పట్టువిడుపులు ఉండాలని సూచించారు. కేవలం ఎన్ కౌంటర్లతోనే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. బీజేపీ ప్రభుత్వం శత్రు దేశంతో కాకుండా స్వంత ప్రజలపైనే దాడులు చేయడం హేయమైనగా చర్యగా అభివర్ణించారు. ప్రపంచ సుందరి పోటీల ద్వారా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలకు అవసరమైన వసతులు మాత్రమే కల్పిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల ఛైర్మెన్ మారుజోడు రాంబాబు,మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వరరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 నాటికి పనులు పూర్తి కావాలి



కాళేశ్వరం మే 05 (మేజర్ న్యూస్ సూర్య): ఈ నెల 10 నాటికి పనులు పూర్తి కావాలని సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కాళేశ్వరం లో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్ల ఏర్పాట్లపనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 15 నుండి 26 వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10 వ తేదీ వరకు పూర్తి

**భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి**

**పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి**

**సరస్వతి పుష్కర నిర్వాహణకు భారీ ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పరిశీలన**

చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నుండి సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. విఐపి ఘాట్ వద్ద తోరణ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. మంచినీరు, భక్తులు బట్టలు మార్చుకొనె గదులు, గోదావరి హారతి పనులు సకాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతుందని, నీళ్లు చల్లుతూ, బుల్డోజర్ ద్వారా చదును చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు,తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి



## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 0 5, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల అమలులో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్≡ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో భాగంగా ఆయా మండలాలను సందర్శించి, సర్వే పక్కాగా జరిగేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులదని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, కొనుగోళ్ల ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ మేరకు కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ప్రతిరోజూ కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, సహకార శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లోర్ ల వారీగా ఆయా శాఖల



పరిధిలో నిత్యం పరిశుభ్రత పాటించాలన్నారు. అదే విధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేసవి కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు అమలు చేయాలని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ లను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, శరీరం నిర్జలీకరణ (డీహైడ్రేషన్) కు గురికాకుండా నీరు అధికంగా సేవించాలని, వేసవి దృష్ట్యా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్ ,మే 0 5 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 60ఆర్జీలను ≡కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ≡అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఓ వసంత, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం



కొడవటంచ,లింగాల గ్రామాలల్లో జరిగిన

అవగాహన సదస్సుల్లో ఎమ్మెల్యే జీఎస్సార్

**ధరణిలోని లోపాలను సవరిస్తూ ప్రజలకు అనుకూలంగా కొత్త చట్టం**

**ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టం అమలులోకి తెచ్చాం**

**ప్రజలకు ఆధార్ ఎలానో భూములకు భూదార్ త్వరలో జారీ**





రేగొండ,మే 05, మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం లాంటిదని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ భారతి పైలట్ మండలమైన రేగొండ మండలంలోని కొడవటంచ, లింగాల గ్రామాలల్లో సోమవారం తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు,అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ ప్రజలకు అనుకూలంగా కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన మాట ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ ను త్వరలో జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తహశీల్దార్లు శ్వేతా, సత్యనారాయణలు, ఉప తహశీల్దార్ అబ్దుల్, నాయినేని సంపత్ రావు,ముల్కనూరి భిక్షపతి పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ నేతలు,అధికారులు,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలి



నర్సంపేట టౌన్, మే 5 మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట డిప్యూటీ తహసిల్దార్ రేణుక కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ , రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ, పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నట్లు తెలిపారు. విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది ఇది స్థానిక ప్రజల భద్రతకు, సౌకర్యాలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) ,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య, మల్యాల సాంబమూర్తి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలివేరు అన్వేష్, చొప్పరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి సమస్యలపై తక్షణమే స్పందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 05 మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చిన ప్రజల దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయం హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశ్యం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అధికారులు జాప్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా పద్మశాలి కులస్తులు

# భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### పెద్ద ఎత్తున హాజరైన పద్మశాలి కులస్తులు

హనుమకొండ, మే 05, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి భద్రేశ్వరుని శ్రీ భద్రకాళి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పద్మశాలి కులస్తులు భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పద్మశాలి కులస్తులు భద్రకాళి ఆలయానికి చేరుకోగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ దంపతులు హాజరుకాగా పూజా కార్యక్రమాలకు ఆహ్వానించారు ఆలయ ఈవో శేషు భారతి. సన్నాయి వాయిద్యాల నడుమ పద్మశాలి కులస్తులు జై మార్కండేయ నినాదాలతో ఆలయంలో ప్రదక్షణ చేసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు భద్రకాళి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని మనసారా వేడుకున్నారు. భద్రకాళి అమ్మవారికి పాలాభిషేకం, కుంకుమాభిషేకం, పూలాభిషేకం, తేనాభిషేకం, పలు రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించగా పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణంలో చేపట్టిన ఉయ్యాల సేవలో పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు. అలాగే సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి తో పాటు పద్మశాలి మహిళలు పాల్గొని కుంకుమార్చన పూజ



చేశారు. అనంతరం పద్మశాలి కులస్తులు సామూహిక అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్, కుసుమ సతీష్, హనుమకొండ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వేణుగోపాల్, గోరంటాల రాజు, శ్యామ్, సాంబారి సమ్మా రావు,దిడ్డి రమేష్, చిప్ప వెంకటేశ్వర్లు, వేముల సదానందం, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.







## అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోవాలి

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్

### కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

భూపాలపల్లి రూరల్ మే 05 మేజర్ న్యూస్ సూర్య:అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో సప్లై అవుతున్నటువంటి హెచ్ పి గ్యాస్ భారత్ గ్యాస్ ఇండియన్ గ్యాస్ సిలిండర్లను ఆన్ లైన్ లో బుక్ చేసుకున్నప్పటికీ అధిక ధరలకు విక్రయిస్తూ బ్లాక్ మార్కెట్ గా 100 నుండి 200 రూపాయలను అదనంగా సామాన్య జనాల నుంచి దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారని లావాదేవీలకు సంబంధించిన విషయాన్ని ఇంతకుముందు సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినియోగదారులను ప్రజా హక్కుల సంఘాలతో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా బీఎస్పీ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు

### జిల్లా అకాడమిక్ కో-ఆర్డినేటర్ సృజన్ తేజ

వర్ధన్నపేట మే 5 (మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగాలంటే విలువలతో కూడిన చదువులు చదివితేనే ముందుకు వెళ్తారని జిల్లా అకాడమిక్ కో-ఆర్డినేటర్ సృజన్ తేజ పేర్కొన్నారు. సోమవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్న పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆట పాటలు, కథలు, వివిధ క్రీడల్లో నైపుణ్యం సాధించాలని, అప్పుడే సమాజంలో పేరు ప్రతిష్టలు దక్కుతాయన్నారు. విద్యార్థులకు 15రోజుల పాటు వేసవి శిక్షణలు ఉంటాయన్నారు. శిక్షణలో భాగంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ వేసవి శిక్షణ తరగతులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశరదదేవి ఆదేశాలమేరకు డిఈఓ మామిడి జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో 100 కు పైబడి విద్యార్థుల సంఖ్య గల 50 పాఠశాలలో ప్రారంభించబడుతున్నవని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్







ఉపాధ్యాయుని సహకారంతో 15 రోజు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మండల విద్యాధికారి మామనూరి శ్రీధర్ మాట్లాడుతూ శిక్షణ కేంద్రం లో 100 మంది విద్యార్థుల వరకు శిక్షణ ఇవ్వనున్నామని తెలియజే శారు. మండలములోని కట్రియాల, ఇల్లంద పాఠశాలలో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ డాన్స్, ఆటలు, చిత్రలేఖనం, కరాటే, క్రాఫ్ట్ , స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 11గంటలకు విద్యార్థులకు స్నాక్సును అందించి ఇంటికి పంపిస్తామని తెలిపారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లక్ష్మిబాయి, ఉపాధ్యాయులు పర్వత రమణ రావు, ఎన్సిసి ఫీసర్ నిమ్మ మనుజేందర్ రెడ్డి, మైదం అశోక్, పల్లె మదన్ మోహన్, బరిగల దేవయ్య, లలిత్ కుమార్, రోహిణి దేవి, సునీత, జి కుమారస్వామి, మంజు సుప్రియ, మెంతం జయంజలి, అరవింద్ , సుధారాణి, స్వర్ణ, కుమారి రేఖ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం లో నివసిస్తున్న వలసదారులను వెనక్కి పంపాలి



రాయపర్తి,మే 5(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపాలని కోరుతూ బిజెపి నాయకులు సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్,రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్,రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ, పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందిందని అన్నారు.ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని అన్నారు.ఈవిధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు.ఇది స్థానిక ప్రజల భద్రతకు, సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని అన్నారు.అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ విన్నపించుకోవడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్, యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్, మండల నాయకులు నిమ్మల అనిల్, మునావత్ బద్రు నాయక్,సోడియ సురేష్ నాయక్,యువ మోర్చా మండల కార్యదర్శిజక్కుల సందీప్ యాదవ్,నాయకులు నేతవత్ నరేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం రైతులకు గొప్ప వరం

**- ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు**

**- భూభారతి చట్టంలోని అప్పీల్తో భూ సమస్యలకు పరిష్కారము వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

వర్ధన్నపేట మే 5 మేజర్ న్యూస్ సూర్య: రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూ భారతి చట్టమని భూభారతి చట్టంలోని అప్పీలుతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలో వర్షన్నపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టా ఎంపిక చేసి సోమవారం మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి పాల్గొన్న పాల్గొన్నారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని, వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.





దరణిలో పోర్టర్లో ఆనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకువచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెనన్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు




చేస్తారని, తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్కు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు.అలాగే మీకు ఏ సమస్య ఉంటే డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ చైర్మన్ వెంకటయ్య , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షుడు దశరథం, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పూర్తిఆధారాలతో దరఖాస్తులను తీసుకోవాలి**

**సమస్యల సత్వర పరిష్కరానికి సహకరించాలి**

**ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

స్టేషన్ ఘనపూర్,మే05,మేజర్ న్యూస్(సూర్య):భూభారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.భూభారతి చట్టం అమలు నేపథ్యంలో సోమవారం నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా స్టేషన్ ఘనపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా మండలంలోని కొత్త పల్లి,విశ్వనాథపురం, గ్రామపంచాయతీ లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి సదస్సుల నిర్వహణ తీరును





పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సదరు దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు సదస్సుల నిర్వహణ తీరు పైన కలెక్టర్ పలు సూచనలు చేశారు.దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలపడంతోపాటు వాటికి సంబంధించిన ఆధారాలను కూడా దరఖాస్తుతో సమర్పిస్తే ఆ సమస్య లు సత్వరంగా పరిష్కరించేందుకు సులభంగా ఉంటుందన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్, విశ్వనాథపురం లో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు.తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకూడదని ఒపీఎంఎస్ లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ ,ఆర్డీవో డి ఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,మోసిన్ డీటీలు శంకర్,సంధ్యారాణి, అనిల్,ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్,రవీందర్, పంచాయతి కార్య దర్శులు లకావత్ సంతోష్, నర్మద, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 0 5, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భాజపా జిల్లా కౌన్సిలర్ సభ్యులుగా గండి రమేష్ గౌడ్, మండల అధ్యక్షునిగా సతీష్ ఎన్నిక




నర్సింహులపేట,మే05 సూర్య మేజర్ న్యూస్.భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గండి రమేష్ గౌడ్, మండల అధ్యక్షునిగా సతీష్. మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన గండి రమేష్, మండల కేంద్రానికి చెందిన సూరబోయిన సతీష్ మండల అధ్యక్షునిగా నియామకమైనట్లు జిల్లా భాజపా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా రమేష్, సతీష్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచందర్ రావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క్యాచ్యువల్ శ్యాంసుందర్ శర్మ,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,జిల్లా పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్,సీనియర్ నాయకుడు పాదిలి నరసింహారెడ్డి,గడ్డం అశోక్,పల్లె సందీప్,వెనమల సందీప్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్



నర్సింహులపేట మే5 సూర్య మేజర్ న్యూస్. ఘనంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ సోమవారం మండల మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామాల్లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, చిర్ర సతీష్, అలవాల శ్రీనివాస్, పొన్నం శ్రీకాంత్, రేఖ అనిల్, గౌని యాదగిరి,నాగెల్లి ముఖేష్, మెరుగు నరేష్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గొత్తి కోయలకు చక్రవర్తి హాస్పిటల్ చేయుత



### 30 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

### గుత్తి కోయలతో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

### నిర్వహించుకున్న డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి

తాడ్వాయి మే5మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మొండాలతోగు గుత్తి కోయ గిరిజనులుతో,చక్రవర్తి హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి సోమవారం గుత్తి కోయలతో కలిసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి గుత్తికాయగూడెంలో వలస ఆదివాసీలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడ్వాయి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. మొదట వారిని గుత్తి కోయలు డోలు వాయిద్యాలు, నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన పుట్టినరోజు సందర్భంగా గుత్తి కోయ 30 కుటుంబాలకు 25 కేజీల ఫైన్ రైస్, పప్పు, ఉప్పు, కారం, ఉల్లిగడ్డ, నూనె మొదలుకు ఏడు రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి హస్పటల్, ఎండి తరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 'నా పుట్టినరోజు సందర్భంగా మీ గుత్తి కోయ గూడెంలోనే 30 కుటుంబాల వారికి ఎఆపద వచ్చినా,ఎ రోగం వచ్చిన ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఆయన బర్త్డే సందర్భంగా గుత్తి కోయులకు ఈ ప్రకటన చేశారు. అంతేకాకుండా మంత్రి ఆదేశాల మేరకు మండలంలోని గతంలో తక్కల్లగూడెం గుత్తి కోయగూడంలో పాఠశాల భవనం ఏర్పాటు చేశామని




తెలిపారు. మొండాలతోగు గుత్తి కోయ గూడెం లో కూడా పాఠశాల భవనం శంకుస్థాపన నిర్మాణం అవుతుందన్నారు. త్వరలో దీన్ని పూర్తి చేసి అందిస్తామన్నారు. పేద వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి హాస్పటల్ సీఈఓ సూర్య ప్రకాష్,మేనేజర్ వెంకన్న, తాడ్వాయి ఏరియా మేనేజర్ శరత్, మేనేజ్మెంట్ టీం సభ్యులు, హర్షద్, రమేష్ భాస్కర్, నవీన్, శరత్ యాకూబ్, ఫారూఖ్, అంబులెన్స్ రమేష్, పోలీస్ సిబ్బంది రమేష్, సివిల్స్ సిఆర్పిఎఫ్ సిబ్బంది గుత్తి కాయ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత చంద్రమౌళి మరణం తీరని లోటు

### వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,మే 05, మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లెపల్లి చంద్రమౌళి అర్ధరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందడం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.





సోమవారం రేగొండ మండల కేంద్రంలో చంద్రమౌళి పార్థివ దేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. చంద్రమౌళి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబ సభ్యులకు, రేగొండ పరిసర గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు. చంద్రమౌళి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నర్సయ్య, సంపత్ రావు, పున్నం రవి, భిక్షపతి, తిరుపతి, పలువురు నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమలు కాని హామీలు ఇవ్వడంలో

# రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి దొందు దొందే

**మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

**జఫర్గడ్ మండలానికి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి**

**కడియం శ్రీహరి అభివృద్ధి చేసింది శూన్యం**

**మండలానికి కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి ఏంటో**

**లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా నిరూపించాలి**

**మంత్రులు ఎవరికి తమ శాఖ మీద అవగాహన లేదు**

**పంటలు ఎండిపోతుంటే అధిక దిగబడి**

**సాధించామని చెప్పడం సిగ్గుచేటు**

**కడియం శ్రీహరిని నిలదీసే హక్కు బిఆర్ఎస్ శ్రేణులకు ఉంది**



జఫర్ గడ్, మే 5 మేజర్ న్యూస్ సూర్య: అధికారం కోసం రాష్ట్ర ప్రజలకు అమలుకువను హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గంలో అమలు కాని హామీలు ఇచ్చి అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరిన అన చెప్పి ఎలాంటి అభివృద్ధిలు చేయకపోవడంలో రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి దొందు దొందే అని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జఫర్గడ్ మండలానికి కడియం శ్రీహరి ఏం చేశాడో లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా తెలపాలని ధ్వజమెత్తారు.మండల కేంద్రంలో ఉన్న గుట్టపై లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఉన్నది. నేను ఈ సందర్భంగా అడుగుతున్నా గత ప్రభుత్వంలో ఆ యొక్క దేవాలయానికి 8 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసుకోవడం జరిగింది. ఇదే కడియం శ్రీహరి ఒక్క రూపాయి అయినా తీసుకొచ్చాడాని అడుగుతున్న అన్నారు. జఫర్గడ్ మండలంలోని ప్రతి గ్రామానికి లింకు రోడ్లు నిర్మించుకోవడంతో పాటు స్టేషన్ ఘనపూర్ నుండి వయా వర్ధన్నపేట నుండి ఖమ్మం వరకు వెళ్లే విధంగా డబల్ రోడ్డు వేసుకున్నాం. స్టేషన్ ఘనపూర్ నుండి ఉప్పుగల్లు మీదుగా అయినవోలు వరకు డబల్ రోడ్డు నిర్మించుకున్నాం. గూడూరు నుండి జఫర్గడ్ మండల కేంద్రం వరకు తమ్మడపల్లి మీదుగా డబల్ రోడ్డు నిర్మించుకున్నాం అన్నారు. నియోజకవర్గంలో సాగునీరందక రైతులంతా అల్లాడిపోతున్న తరుణంలో గ్రామాల్లోని ప్రతి పంటను పరిశీలించి అధికారులను ప్రశ్నించి దేవన్నపేట పంప్ హౌస్ వద్దకు వెళ్లి ఇప్పటివరకు నియోజకవర్గానికి కేటాయించిన టీఎంసీలను పరిశీలిస్తే 60 టీఎంసీలకు గాను 18టీఎంసీ లు మాత్రమే వినియోగించుకోవడం జరిగింది. మిగతా 42 టీఎంసీలను సముద్ర పాలు చేసుకోవడం జరిగింది అని రాజయ్య గారు అన్నారు. అలాంటి తరుణంలో ప్రెస్ మీట్ లు పెట్టి ప్రశ్నించగా హుటాహుటిన ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి దేవన్నపేట పంపు హౌస్ వద్దకు చేరుకుని మోటార్లను ప్రారంభించే పని చేశారు కానీ వీళ్ళు ఐరన్ లెగ్ అని తెలిసి అక్కడున్నటువంటి మోటర్లు ఆన్ కాలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైంది. సాగునీళ్లు ఇవ్వక, పండిన పంటలు కొనక రైతులను ఇబ్బందులు పెడుతున్నారు.రైతు భరోసా ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారు. రుణమాఫీ సగం కూడా కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన బోనస్ ఎంత ? కొన్న ధాన్యం ఎంత ?ఏమీ ఇవ్వకుండానే రూ.లక్ష 70 వేల కోట్ల అప్పులు చేశారు.ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడుతున్నారు అన్నారు. కేసిఆర్ గారి మరో సంకల్పాన్ని కాంగ్రెస్ సర్కారు నీరుగారుస్తోంది. వ్యక్తిగతంగా నేనేక డాక్టర్ గా చెప్తున్న..వైద్యపరీక్షల భారం నుంచి పేదలను కాపాడేందుకు పెట్టిన డయాగ్నోస్టిక్స్ కేంద్రాలు ముఖ్యమంత్రి చేతకానితనంతో మూలనపడే దుస్థితి నెలకొంది.కొన్ని చోట్ల సిబ్బంది కొరత, మరికొన్ని చోట్ల 134 టెస్టులకు గాను.. కేవలం 30 నుంచి 40 పరీక్షలు చేసే పరిస్థితికి దిగజారడం దారితప్పిన ప్రభుత్వ వైద్యరంగానికి సంకేతం.కోట్ల రూపాయలు ఖర్చుచేసి కొనుగోలు చేసిన ఖరీదైన పరికరాలు నిరుపయోగంగా మారడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికే సర్కారు వైద్యమంటే ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది. చివరికి పరీక్షలకు కూడా ప్రైవేటు ల్యాబ్ లకు పరుగుతీయడంతో పేదల జేబుకు చిల్లుపడుతోంది. ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి మహోన్నత లక్ష్యంతో మొదలుపెట్టిన డయగ్నోస్టిక్స్ సెంటర్లను పునరుద్ధరించండి. లేకపోతే ఇప్పటికే బక్కచిక్కిన కాంగ్రెస్ సర్కారు.. ఐసీయూకి చేరడం ఖాయం అన్నారు.దెబ్బతిన్నా తిరిగి లేస్తాం. శూన్యం నుంచి సునామీని సృష్టించి లక్ష్యాన్ని చేరుకున్న అసాధారణ నేత కేసీఆర్. ఆయన మార్గదర్శకత్వంలో పని చేయడం పూర్వజన్మ సుకృతం. బీఆర్ఎస్ మాత్రమే రాజీ పడకుండా కొట్లాడి తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతుంది. కాబట్టి పార్టీ తిరిగి అధికారంలోకి రావాలనే భావన ప్రజల్లో బలంగా ఉంది. రాబోయే రోజుల్లో కేంద్రంలో సొంత బలంతో ఏ జాతీయ పార్టీ అధికారంలోకి రాదని డా.రాజయ్య గారు చెప్పారు. బీఆర్ఎస్ తో పాటు దెబ్బతిన్న ప్రాంతీయ పార్టీలు తమ సొంత రాష్ట్రాల్లో పుంజుకుని మరింత బలంగా ఎదుగుతాయని అన్నారు. దెబ్బతిన్నా తిరిగి నిల్చుంటామని స్పష్టం చేశారు.తమకు ఎదురైంది తాత్కాలిక ఎదురుదెబ్బ మాత్రమేనని, తిరిగి ప్రజాదరణ పొందుతామని చెప్పారు. కేంద్రంలో బీజేపీ గ్రాఫ్ క్రమంగా తగ్గుతోందని, తెలంగాణలో బీజేపీతో కలిసి టీడీపీ, పవన్ కల్యాణ్ వచ్చినా బీఆర్ఎస్ అఖండ మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని డా.రాజయ్య గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి పసునూరి మహేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ రైతు బధు సమితి మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజ్ కుమార్, కోత్వాల్ కుమార్, యూత్ అధ్యక్షులు మారపల్లి కరుణాకర్, మండల మహిళా అధ్యక్షురాలు గోలి కవిత మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి నజీర్, మెరుగు రమేష్, పులి ధనుంజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, గుడ్డేటి స్వామి ఆయా గ్రామాల కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),మే05,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997 – 98 సంవత్సరం ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు.దాదాపు 27 సంవత్సరాల తర్వాత తమ స్నేహితులను, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు.బాల్య స్మృతులను గుర్తుచేసు కుంటూ ఆనందంగా గడిపారు.విద్యార్థులు తమ గురువులకు పూల బాట వేసి వేదికపైకి ఘన స్వాగతం పలికారు. స్వర్గస్తులైన విద్యార్థులు, ఉపాధ్యాయులకు అలాగే ఫహల్గం ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కొరకు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఉపాధ్యాయులను శాలువ, పూల బొకేలతో సన్మానించి పాఠశాల ఆవరణలో ఆనాటి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ రోజు ఒక్కొక్కరు ఒక్కో స్థాయిలో ఉన్నారంటే ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధుల వల్లే సమాజంలో తమకు గుర్తింపు లభించిందని కొనియాడారు. మళ్ళీ చిన్న పిల్లలై ఆటలు, పాటలతో హోరెత్తించారు. సుదీర్ఘకాలం తర్వాత కలిసిన ఆనందంలో భావోద్వేగ ప్రసంగాలతో కన్నీటి పర్యంతమయ్యారు. పూర్వ విద్యార్థుల కలయికతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపిరెడ్డి, మల్లారెడ్డి,సుధాకర్ రెడ్డి, వెంగల్ రెడ్డి,జనార్ధన్ రావు, రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అలయకమిటీ చైర్మన్ పాలకమండలిని

# అదివాసులకే కేటాయించాలి

**ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు**



మంగపేట, మే 5, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా, మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ కమిటీ పాలకమండలి ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. 1/59,1/70, పెసా చట్టాలు అమలులో ఉన్న ప్రాంతంలో స్వామివారు స్వయంబుగా వెలసిన నాటినుండి ఆదివాసీ సాంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం నిత్యపూజలు మరియు స్వామివారి కళ్యాణమహోత్సవాన్ని ఆదివాసులే నిర్వహించే వారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లక్ష్మీ నృసింహస్వామి అలయకమిటీ చైర్మన్ పాలకమండలిని అదివాసులకే కేటాయించాలని కోరారు.

# గిరి పుత్రుని వరించిన డాక్టరేట్

### భూక్య రాజేష్ నాయక్ సేవకు గుర్తింపు
### అవార్డు ప్రధానం చేసిన హోప్ థియలాజికల్ యూనివర్సిటీ
### రాజేష్ నాయక్ కు అభినందనలు తెలుపుతున్న మండల ప్రజలు

రాయపర్తి మే 5 (మేజర్ న్యూస్ సూర్య) : విద్యార్థి దశ నుండే ప్రజాసేవపై మక్కువ.. అనుదినం అభాగ్యులకు అండగా ఉంటూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ.. నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాలు చేపడుతూ అనుక్షణం ప్రజాసేవకై తపించే గిరి పుత్రుడు భూక్య రాజేష్ నాయక్ కు డాక్టరేట్ వరించింది. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని బాలు నాయక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్య రాజేందర్ – కౌసల్య దంపతుల కుమారుడు భూక్య రాజేష్ నాయక్ చదువుతున్న రోజుల నుండి విద్యార్థి సంఘాలో పనిచేస్తూ విద్యార్థులకు అండగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. తదుపరి ఉన్నత చదువుల కోసం హన్మకొండ, హైదరాబాద్ పట్టణాలకు వెళ్ళాడు. అయినప్పటికీ సేవా భవాని మర్చిపోకుండా నిరుద్యోగుల పక్షాన నిలబడుతూ వారికి కమ్యూనికేషన్ స్కిల్స్ కు శిక్షణ ఇస్తూ అనేక కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. నిరాశ్రయులకు చేయూతను అందిస్తూ నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ తంతు కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తూనే ఉన్నారు. రాజేష్



నాయక్ సేవ దృక్పదాన్ని గుర్తించిన హోప్ థియలాజికల్ యూనివర్సిటీ డాక్టర్ అఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ను హైదరాబాద్ లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభ గత ఆదివారం జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అందచేసి గౌరవించారు. ఈ సందర్భంగా హెచ్ టియూ నేషనల్ డైరెక్టర్ పండు ప్రేమ్ కుమార్, మాజీ మంత్రి వెనుగోపాల్ చారి, రిటైర్డ్ జడ్జ్ మధుసూదన్, మాజీ ఐఏఎస్ చంద్రవర్ధన్ రాజేష్ నాయక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సెక్రటరీ సంజీవ రావు, హెచ్ టియూ చైర్మన్ డేవిడ్ పాల్, డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి
### తహసీల్దార్ నాగరాజు

కాటారం, మే 05, మేజర్ సూర్య న్యూస్: ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమాన్ని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహసిల్దార్ నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 12 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు 12 వచ్చాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదుల మొత్తాన్ని వివిధ సంబంధిత శాఖ అధికారులకు త్వరగా పరిష్కారం మార్గం చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, ఏపీవో వెంకన్న, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు



చిట్యాల, మే 5 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గండ్ర రమణారెడ్డి 60వ జన్మదిన వేడుకల సందర్భంగా కేకు కోసిన అనంతరం సివిల్ హాస్పిటల్ లో రోగులకు సిబ్బందికి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు రమణారెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజక వర్గం లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి సామ్యుడిగా పేరుగాంచి వారి తండ్రి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి యువతి యువతలకు ఉచితంగా శిక్షణ, డ్రైవింగ్ లైసెన్సులు సేవా కార్యక్రమాలు చేసిన ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, ప్రధాన కార్యదర్శులు ఎరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ లు బైరం భద్రయ్య, దామరవెన నారాయణరావు, మాజీ ఎంపిటిసి లు జంబుల తిరుపతతి, నాయకులు మురారి తిరుపతి, పాండ్రాల వీరస్వామి, కాట్రేవుల కుమార్, చిలుముల రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, దామెర రాజు, అరెపల్లి సమ్మయ్య, లాండె శివాజీ, చిదిరాల సరోజన మైదం కరుణ, వీణవంక శ్రీదేవి, ఇజిగిరి ఆనందం, కంచర్ల కుమార్, ఏడుకొండ రఘు బండారి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు సేవించి
## వివాహిత ఆత్మహత్య

చిట్యాల, మే 5 మేజర్ న్యూస్:మండలంలోని ముచినిపర్తి గ్రామానికి చెందిన కందికొండ నిరోషా(26) మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముచినిపర్తి గ్రామానికి చెందిన నిరోష ను వరంగల్ నగరం లోని దేశాయిపేటకు చెందిన మునుగొండ ప్రశాంత్ తో వివాహం జరిగింది. వీరికి 18 రోజుల పాప ఉంది వారం రోజుల క్రి తం ప్రశాంత్ వాళ్ళ అమ్మ లక్ష్మి తో కలిసి ముచినిపర్తికి వచ్చి పురుడు చేయాలని కోరగా నిరోష తల్లిదండ్రులు పురుడు చేసేది మా వంశంలో లేదని తెల్పి చెప్పారు. తన అల్లుడు మేమే చేసుకుంటాం లక్ష రూపాయలు ఇవ్వమని అడగగా కందికొండ శంకర్ నిరాకరించడంతో గొడవ పడి వెళ్ళి పోయారు. ఆదివారం తన అల్లుడు ప్రశాంత్ తన కూతురు నిరోషా తో ఫోన్లో ఏం మాట్లాడాడో తెలియలేదని తన కూతురు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందింది. తన కూతురు మృతికి కారకులైన అల్లుడు అనుగొండ ప్రశాంత్, అమ్మ మునుగొండ లక్ష్మి, నాన్న మునుగొండ సాంబయ్య ఒత్తిడి వలనే మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి కందికొండ శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతిరాలు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శిక్షణ ఎస్సై హేమ తెలిపారు.

### ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




రాయపర్తి,మే 5(మేజర్ న్యూస్ సూర్య): ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా డిసిఇబి కార్యదర్శి గారే కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్,క్రాఫ్ట్, కరాటే,కంప్యూటర్ అంశాలు తెలుసుకోవడం కోసం ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సంవత్సరం ఆరవ తరగతిలో జాయిన్ అయ్యే విద్యార్థులతో పాటు 6 నుండి 9వ తరగతికి చదువుతున్న ప్రస్తుత విద్యార్థులు బడి ఈడు పిల్లలు శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవచ్చని అన్నారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తెలియపరిచి పాఠశాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు పాఠశాలకు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జి సునీత, ఉపాధ్యాయులు ఉపేందర్,సురేందర్, కే శ్రీనివాస్,స్వామి,సంధ్య నరసింహులు, రాధా, సిఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



## ఐలోని మల్లన్న హుండీ లెక్కింపు

వర్ధన్నపేట మే 5 మేజర్ న్యూస్ సూర్య : శ్రీ అయినవోలు మల్లికార్జున స్వామి దేవాలయం హుండీ లెక్కింపును దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి హుండీ ఆదాయం తేది.29.03.2025 నుండి 05.05.2025 వరకు 37 రోజులకు రూ. 6,07,555/- వచ్చినది. వివిధ ఆర్జీత సేవ టిక్కెట్ల ద్వారా రూ.25,81,944/- ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ. 31,89,499/- ఆదాయం వచ్చినదన్నారు. హుండీలో వచ్చిన మిశ్రమ వెండి బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరచడం జరిగిందన్నారు. ఈ హుండీ లెక్కింపులో ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జి.పరమేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ టి.సుదర్శన్ రెడ్డి, అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవాసమితి, మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్వనపల్లి గ్రామ మస్జీద్ యూసుఫియా నూతన కమిటీ ఎన్నిక..



కేసముద్రం, మే 5 : కేసముద్రం మండలం, అర్పనపల్లి గ్రామంలో సోమవారం మస్జిద్ యూసుఫియా నూతన కమిటీని కేసముద్రం మండల కమిటీ,గ్రామ ముస్లింల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.కుల సంఘం అధ్యక్షుడిగా షేక్ చాంద్ పాషా, మజీద్ కమిటీ అధ్యక్షుడిగా షేక్ ఇమామ్, ఉపాధ్యక్షులుగా షేక్ చాంద్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అమీర్, కోశాధికారిగా షేక్ రఫీ, సహాయ కార్యదర్శిగా షేక్ రహీం పాషా, గౌరవ అధ్యక్షులుగా షేక్ ఖాజా మియా, కార్యవర్గ సభ్యులుగా షేక్ యాకుబ్, షేక్ జానీ, షేక్ ఖాజా మియా, షేక్ యాకుబ్ పాషా, షేక్ షాహిద్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అర్పనపల్లి మౌజాన్ షేక్ జానీ, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.ఆయూబ్ ఖాన్, కేసముద్రం మండల ముస్లిం,ఉర్దూ ఘర్ షాది ఖాన మండల అధ్యక్షులు ఎండి రజాక్ ఖాన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి జలాల్ షరీఫ్, మండల గౌరవ అధ్యక్షులు షేక్ హాశం,షేక్ మహబూబ్,షేక్ ముజ్జు,షేక్ అమీర్, మండల కోశాధికారి ఎండి తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ, కేసముద్రం మజీద్ ఏ రెహమానియా కమిటీ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, మండల కార్యవర్గ సభ్యులు షేక్ నజీర్, ఎండి రషీద్ ఖాన్, ఎండి గౌస్ పాషా,అమన్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...

### ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న..



కేసముద్రం, మే 5 ,మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రాణి రుద్రమ మినీ గూడ్స్ యూనియన్ సభ్యుల సమావేశం సోమవారం యూనియన్ అధ్యక్షులు బండి సంతోష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ.. మే 20వ తేదీన నిర్వహించు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వము కార్మికులు కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా చేసిందని దేశ సంపద సృష్టికర్తలైన కార్మికుల శ్రమను కారు చౌకగా దోపిడీ చేయడానికి పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా ఉండడానికి ఆ 4 లేబర్ కోడ్ లను చేసిందని వాటిని రద్దు చేయాలని కోరుతూ ఈ దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు, సమగ్ర చట్టం చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మె చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అజ్మీర రమేష్,కొడారి సాగర్,కాసు సాయి,దూదిమెట్ల రాజు, కొమ్ము నరేష్,అజ్మీర కిషన్,బానోత్ యాకూబ్, బాదావత్ వెంకన్న,బాణాల రఘు,ఎండి షబ్బీర్,కంచ రాములు,నందు,రాము తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ బంగ్లాదేశ్ అక్రమవలస దారులను రోహింగ్యాలను వెంటనే వారి దేశాలకు పంపించాలి....



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మారం రవి

పాలకుర్తి మే 05 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల ప్రాంతంలో కూడా అక్రమంగా వలస వచ్చు భారత పౌరసత్వం లేకుండానే సంక్షేమ పథకాలు పొందుతున్న పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ పౌరులు మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని మండల అధ్యక్షుడు మారం రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ లు అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ నాగేశ్వర చారీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ పౌరులు మరియు రోహింగ్యా వారి వల్ల రాష్ట్ర , దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కాబట్టి వారిని గుర్తించి వెంటనే వారి దేశాలకు పంపించాలని డిమాండ్ చేశారు వారు స్థానికుల సహాయంతో తప్పుడు పత్రాలు సమర్పించే ఆధార్ కార్డు రేషన్ కార్డులు పొంది ఉన్నారని వారిని గుర్తించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు వెంటనే వారి సంక్షేమ పథకాలను రద్దు చేసి ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ గారికి విన్నపించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ ,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,మండల ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, ఈర్ల రాజు,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మామిండ్ల వెంకన్న, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు ,లకావత్ రవి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎండీ నజీర్,మండల,సీనియర్ నాయకులు పెద్దపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రేషన్ కార్డు తప్పనిసరి నిబంధనను తొలగించాలి...



తహసీల్దార్ రాగం ఎర్రయ్య కు వినతి పత్రం అందజేత..
ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేత...

కేసముద్రం, మే 5 ,మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ ఇండ్ల పథకం లో లబ్ధి పొందాలంటే నిరుపేద ప్రజలు తప్పనిసరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలనే నిబంధనను తొలగిం చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ రాగం ఎర్రయ్య, ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్ట్ కృష్ణ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేకపోయినా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళు ఇస్తామని గతంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి తెలిపారని,మంత్రి చెప్పారంటే ప్రభుత్వం చెప్పినట్లే అని అన్నారు కాని అధికారులకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేదా జివో లు అందక పోవడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో పక్కా ఇండ్లు లేని నిరుపేదలు రేషన్ కార్డు లేని కారణముగా కేసముద్రం మండలంలో అనేక మంది నిజమైన లబ్దిదారులుహొఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద అనర్హులుగా మిగిలి పోతున్నారని,పక్కా గృహాలు లేని నిరుపేదలకు హొరేషన్ కార్డు తప్పనిసరి ఉండాలనే హొబందనవలన అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్ల హొబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో విధించిన అనేక కటిన నిబంధనలను తోలగిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారి చేయాలని డిమాండ్ చేశారు. గతంలోహొపాలించినహొరాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకుహొరేషన్ కార్డ్ లు ఇవ్వడం విస్మరించిహొధికారం కోల్పోతే, ఇప్పుడున్న ప్రభుత్వంహొగ్యారంటిల పేరుతోహొనిరు పేదలకు రేషన్ కార్డ్ లు మంజూరు చేస్తామని హామీ యిచ్చి, ఇప్పటివరకు నిరు పేదలకు రేషన్ కార్డ్ లుహొజారి చేయకపోవడంతో రాష్ట్ర పభుత్వంహొఇచ్చిన హామీలలోహొఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలోహొవిదించిన నిబందనల ప్రకారం నిజమైన గూడు లేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లో చాలా మంది నిరు పేదలు రేషన్ కార్డ్ లు లేక అర్హత కోల్పోతున్నారని, అందువల్ల వారందరికీ అర్హత కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు.గత 15 ఏళ్ల క్రితం కొంతమంది నిరుపేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయని,అప్పుడు ఇచ్చిన డబ్బులు సరిపోక రేకుల ఇండ్లు కట్టు కున్నారని,ఇంకా కొంత మంది దళారులు కూడహొ లబ్ధిదారులకు తెలియ కుండా బిల్లులు కాజేసినట్లు ఆరోపించారు. హొప్రస్తుత దశలో అప్పటి లబ్ధిదారులైన పేదలకు కూడా అవకాశం కల్పించాలని,బ్రతకడానికి నాలుగు చక్రాల వాహనాలు కొన్నవారిని కూడా అనర్హులుగా పరిగణించారని,ఉదాహరణకు వడ్డెరలు బావుల్లో బండలు పగలగొట్టే కంప్రెషన్ ట్రాక్టర్ లు, నిరుద్యోగులు ఉపాధి కోసం వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాక్టర్ లు కొనుక్కొని ,డ్రైవింగ్ చేసుకుని బతికేవారని, స్వయం ఉపాధికోసంహొకారు,జీపులు కొనుకున్న వారు కూడా అనర్హులు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వీరిలో పక్కా గృహాలు లేని నిరుపేదలను కూడా అర్హులుగా పరిగణించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజేపి జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస మట్లాడుతూ..తండాల్లో ఐదు ఎకరాల కు పైగా ఉన్న లబ్ధి దారులలోహొఆర్ ఓ ఎఫ్ ఆర్ (అటవీ ) భూములను పట్టా భూములుగా పరిగణించకుండా ఇందిరమ్మ లబ్ధి దారులజాబితా తొలగించకూడదని,ఎందుకంటే అవి మెట్ట భూములు వాటిపై వారికి పూర్తి హక్కులు లేవని కావున వారిని అర్హులుగా తీసుకోవాలని, పొరపాటున ఎల్ త్రీ జాబితాలో ఉన్న వారిని తప్పనిసరిగా అర్హులుగా ప్రకటించాలని గ్రామ పంచాయితీ,మున్సి పాలిటీ హొపారిశుద్ధ్య కార్మికుల కు తప్పనిసరిగాహొఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, ఇళ్ళు కట్టుబడికిహొఇసుకకు అధిక వ్యయం అవు తున్నందున ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకుహొ ఉచితంగా ఇసుక అందిచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రేషన్ కార్డ్ తప్పని సరిగా ఉండాలనేహొనిబందన తోపాటు ఇంకా పైన పేర్కొన్న నిబందనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనేహొసర్కులర్ లేదా అనుబంద జిఒ విడుదల చేయాలని హొనిజమైన గూడు లేని నిరుపేదలకు న్యాయం చేయాలని బిజెపిహొకేసముద్రం మండల శాఖ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజప్తి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్,మండల ఓబీసీ అధ్యక్షులు మల్యాల హొరాములు, మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, కేసముద్రం బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మంగిశెట్టి నాగయ్య , బచ్చు లక్ష్మి నారాయణ, బానోత్ సంపత్ ,జాటోత్ సురేష్, పోలేపల్లి సంపత్ రెడ్డి, బొల్లోజు వీరాచారి , చెల్లగోల వెంకటేష్ , సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..
## కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి..
## సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్..



కేసముద్రం, మే 5,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అనుబంధ కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్, మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపల్ కార్యాలయం లోని అధికారి ప్రభాకర్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ.. శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించు కున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడులు అమలు జరిగితే కార్మిక సంఘాల హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారని కార్మిక శాఖ గూడ నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు.కార్మిక హక్కుల రక్షణకై ఈనెల 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇకనైనా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిర్రు కనక లక్ష్మీ, ఎండి అక్బర్, సుంచు కొమురయ్య, శ్రావణ్, సునీత ,వీరన్న స్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిజం అజేయం..
## మానవాళి విముక్తికి మార్గం
## లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య
## పాలకుర్తిలో కారల్ మార్క్స్ మహనీయుడికి నివాళులు



పాలకుర్తి మే 05 మేజర్ న్యూస్ (సూర్య)ప్రపంచ మానవాళి విముక్తికి మార్క్సిజమే ప్రత్యామ్నాయమని, మార్క్సిజం అజేయమని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో లిబరేషన్ జెండా గద్దే వద్ద కారల్ మార్క్స్ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్క్సిజం మార్చి వేసిందని, కమ్యూనిస్టు ప్రణాళిక, పెట్టుబడి గ్రంథాలు కార్మిక లోకాన్ని మేల్కొల్పాయని ఆయన గుర్తు చేశారు. మార్క్సిజానికి కాలం చెల్లిందన్న పెట్టుబడిదారి దేశాలు నేడు సంక్షోభం నుంచి బయటపడినందుకు మార్క్స్ రచనలను అధ్యయనం చేస్తున్నారని అన్నారు. దోపిడి నుంచి ప్రజలను విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ అందించారని, ఈ మానవ సమాజం ఉన్నత కాలం ఆ సిద్ధాంతం సజీవంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆ సిద్ధాంత వెలుగులో ప్రపంచంలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయని, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. నేడు భారతదేశంలో ఫాసిస్టు శక్తుల చేతిలో పరిపాలన ఉందని, ప్రజలు అనేక రకాలుగా దోపిడీకి గురవుతున్నారని, ఫాసిస్ట్ శక్తులను ఎదిరించి నిలబడేది ఎర్రజెండాయేనని అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, కార్మిక వర్గ శ్రేయ రాజ్యం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏ. రజిత, జీడి సోమయ్య, మహంకాళి శ్రీనివాస్, కొనకటి కలింగరాజు, సారయ్య, బాబు, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తాళ్లపూసపల్లి,అన్నారం గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ నిర్వహణ..




కేసముద్రం, మే 5 ,మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని అన్నారం, తాళ్లపూస పెల్లి గ్రామాలలో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టీపీసీసీ గుగులోత్ దస్రూ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్వేషాలను రెచ్చగొట్టి కొన్ని వర్గాల మధ్యన అసమానతలు సృష్టించి రాజ్యాంగ విలువలను దిగ జారుస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియ జేయాలని పార్టీ నిర్ణయించి నట్లు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం దాని విలువలు ఉండటానికి ఏఐసిసి అధ్యక్షులు, ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ అన్ని వర్గాలను కులాలను మతాలను గౌరవిస్తూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో భారత దేశంలో అన్ని వర్గాలు కలిసి ఉండే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన ప్రజాస్వామ్య విలువలు ఉండే విధంగా హక్కులు పరిరక్షించే విధంగా భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించే హక్కులను ప్రజలకు తెలియ జేయాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగానే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ పేద బడుగు బలహీన వర్గాల, రైతుల సంక్షేమమే ప్రధానంగా, నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు ఇస్తూ ముందుకు పోతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకుల విమర్శలను గట్టిగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న వరి ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ఈ సన్న ధాన్యాన్ని బియ్యంగా మార్చి ఎఫ్ సి ఐ కి పంపి దాని ద్వారా పేదలకు సన్నబియాన్ని రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇచ్చిన ఘనత ఈ దేశంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంటును, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, దేశ చరిత్రలో కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి అసెంబ్లీలో ప్రవేశపెట్టి గవర్నర్ కు పంపించడం జరిగిందని, మూడు దశాబ్దాల కాలంగా ఎస్సీ ల వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టి మూడు భాగాలుగా విభజించి 15 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చట్టాన్ని చేసిన తొలి ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాహుల్ గాంధీ పోరాట ఫలితమే, తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తీసుకున్న కుల గణనను రోల్ మోడల్ గా తీసుకొని దేశవ్యాప్త కులగనను చేపట్టడానికి బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అంటే అది కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నామని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కుల గణనతో పాటు ఆర్థిక అంశాలను కూడా దానిలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ఒక్కొక్కటిగా పథకాల అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ సర్పంచ్ కదిర సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, జల్లే యాకాంబ్రం,గ్రామ పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్, నరేటి కొమురయ్య, వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న, కనుకుల రాంబాబు, మాజీ సర్పంచ్ దాసు, వాసు, అశోక్, నంద్య పాల్గొన్నారు.

# పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యాలను వెనక్కి పంపాలి



## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు
## బొమ్మరబోయిన సుధాకర్,
## తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన బిజెపి
## నాయకులు,

పెద్దవంగర, మే 5, (సూర్య న్యూస్)రాష్ట్రంలో నివాసముంటున్న అక్రమ వలసదారులైన పాకిస్తాన్ బాంగ్లాదేశ్ రోహింగ్యాలను తక్షణమే వెనక్కు పంపాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ శ్రావణ్ కి మండల బిజెపి నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ రోహింగ్యా దేశాలకు చెందిన అక్రమ వలసదారులు మన రాష్ట్రంలో నివాసం ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొందుతున్నారని, అలాంటి అక్రమంగా నివాసం ఉంటున్న వలసదారుల వల్ల దేశానికి, రాష్ట్రానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మన ప్రాంతంలో అక్రమ వలసదారులు ఉంటే గుర్తించి తక్షణమే వెనక్కు పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగురాము గౌడ్, నాయకులు తలారి సోమయ్య, ముఖేష్, శంకర్, బాలు, భాస్కర్, సందీప్, లింగన్న, రాంబాబు, సుదీర్, రాకేష్, సాగర్ తదితరులు ఉన్నారు.

## గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్, పెహల్గాం అమరవీరులకు శాంతి ర్యాలీ



కాజీపేట మే 05 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మీడియా పాయింట్ లో గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ చైర్మన్ బిషప్ డానియల్ కళ్యాణపు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ( టి సి ఎఫ్, కే సి ఎఫ్, డబ్ల్యూ సి ఎస్, ఎల్షద్దాయ్, టి పి ఏ, సి.ఎస్.ఐ, ఐపీసీ, బాప్టిస్ట్ మరియు రోమన్ క్యాథలిక్ సంఘాల సంయుక్త నిర్వహణలో మే 7వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి హనుమకొండ కలెక్టరేట్ ఆఫీస్ వరకు రాజమండ్రిలో మృతి చెందిన బ్రదర్ అనిల్ పగడాల మరియు కాశ్మీర్లో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన మహిళం అమరవీరుల జ్ఞాపకార్థం శాంతి ర్యాలీని నిర్వహించనున్నామని, ఈ ర్యాలీ నిమిత్తమై మీ సంఘములో ఆరాధనలో విశ్వాసులు ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన నిమిత్తమై ప్రకటించగలరు మరియు మీ చర్చి బ్యానర్లు మరియు ఫ్లాకార్డులతో సిద్ధపడి రాగలరు. ఈ కార్యక్రమం శాంతియుతంగా జరుగునట్లుగా ప్రార్థించగలరు. ఈ శాంతి ర్యాలీ నిమిత్తమై అనేకులు పాల్గొని లాగా విస్తృతంగా సోషల్ మీడియాలోనూ ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం చేసి ఈ ర్యాలీ ద్వారా మన ఐక్యతను తెలియజేసుకుందామని క్రైస్తవ మైనారిటీ హక్కుల రక్షణ కోసం అందరం ప్రార్ధనలతో ఏసుక్రీస్తు శాంతి మరియు ప్రేమ సందేశాన్ని వ్యాప్తి చేయగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాట్రన్ డాక్టర్ ప్రేమ జిత్ కుమార్, మాజీ కార్పొరేటర్ పాట్రన్ బోడ డిన్న, వైస్ చైర్మన్ డాక్టర్ భాషాపాక ఏలియా, పాట్రన్ రేవా డాక్టర్ పాల్ ముస్తఫా, పాట్రాన్ బి క్రిస్టఫర్, పాఎం శ్రీనివాస్ నాయక్, కోఆర్డినేటర్ పాస్టర్ ఫ్రాంక్లిన్ సుధాకర్, పాంట్రాన్ రేవా పాస్టర్ టి జోసఫ్, ఎక్స్ క్లూజివ్ కమిటీ ప్రెసిడెంట్ రేవా డాక్టర్ ప్రవీణ్, జనరల్ సెక్రటరీ ఎన్ జాన్సన్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ రేవా ఎంఎస్ సామ్యూల్, వైస్ ప్రెసిడెంట్ అబ్రహం కాకిలేటి, సెక్రెటరీ ఆర్ సర్వేశ్, జాయింట్ సెక్రెటరీ ఎం ప్రవీణ్ జాన్, ట్రెజరర్ ఎం పావని, జాయింట్ సెక్రెటరీ పి సీతయ్య, సాల్మన్, సందెల లాజరస్, రేవాజి అరుణ్ జేమ్స్, పాస్టర్ అశోక్ పాల్, బిషప్ మార్టిన్ లూథర్, రేవా జి ప్రతాప్ పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా డిసిసి పదవిని మైనారిటీలకు కేటాయించాలి



కాజీపేట మే 05 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట 63వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా డిసిసి పదవి మైనార్టీలకు అవకాశం కల్పించాలని, దాదాపుగా 35 సంవత్సరాల నుండి ఒకసారి కూడా మైనారిటీలకు డిసిసి అధ్యక్ష పదవి కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదని, కానీ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సమర్ధుడైన నాయకుడి అవసరం కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి వ్యవహారాల ఇన్చార్జి మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ కి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినమ్రుడనై హనుమకొండ జిల్లా డిసిసి పదవిని కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటినుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోసిన, పదవుల కోసం ఆశపడి పార్టీలు మారని, 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ను చెదరకుండా కాపాడిన మైనారిటీ నాయకుడైన సయ్యద్ రజాలీకి కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఒక్క అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాను అని టిపిసిసి మాజీ కార్యదర్శి సయ్యద్ రజాల్ అన్నారు.

# 27 సంవత్సరాలుగా పట్టాలు అందని ఎసి రెడ్డి నగర్ వాసులు..



### తక్షణమే పట్టాలివ్వాలని తహసిల్దార్ కార్యాలయం ముందు లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా

### ఏళ్ల తరబడి కాలయాపన చేయడం తగదు

### ఓటు బ్యాంకుగా వాడుకున్న గత పాలకులు

### సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి జి సాంబయ్య

పాలకుర్తి మే 05 మేజర్ న్యూస్ (సూర్య)దాదాపు మూడు దశాబ్దాలుగా ఇండ్ల పట్టాలకు ఎసి రెడ్డి నగర్ వాసుల నోచుకోలేదని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జనగాం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు.

సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఏసి రెడ్డి నగర్ కాలనీ నుంచి గుడివాడ చౌరస్తా, రాజీవ్ చౌరస్తా మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించి అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొని మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేదలు 1998లో గుడిసెలు వేసుకొని ఇండ్లు నిర్మాణం చేసుకున్నారని, దాదాపు మూడు దశాబ్దాలు కావస్తున్నప్పటికీ నేటికీ ఇండ్ల పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. అనేక ఏళ్లుగా పేద ప్రజలు ఇండ్ల పట్టాల కోసం ఎదురు చూశారని, గత పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గుడిసేవాసుల్ని ఉపయోగించుకున్నారని గుర్తు చేశారు. అనేక పోరాటాల ద్వారా ఇండ్ల నిర్మాణంతోపాటు కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సగం మంది కాలనీవాసులకి 2005లో స్థానిక గ్రామపంచాయతీ ఇంటి నెంబర్లు ఇచ్చారని, మిగతా వారికి ఇవ్వలేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మిగతా వారికి ఇంటి నెంబర్లు వేయాలని,కాలనీవాసులందరికీ హక్కు పత్రాలు కల్పించాలని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా కమిటీ సభ్యులు జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కలింగరాజు, నాయకులు మహంకాళి శ్రీనివాస్, తూర్పాటి సారయ్య, గాయాల బాబు, ఏసి రెడ్డి నగర్ కాలనీవాసులు, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు శేరు మల్లికాంబ, మామిండ్ల జయమ్మ, శెవ్వ బుచ్చమ్మ, సూరమ్మ, లచ్చుమ్మ, ఇందిర, సుజాత, మంజుల, రమ, రజిత, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని ఒగ్గు కథ....



### ప్రధానోపాధ్యాయులు -అచ్చ సుదర్శన్..

నడి కూడ మే 5 మేజర్ న్యూస్ సూర్య:కథలు అంటే ఇష్టపడని వారు ఎవరు ఉండరని ముఖ్యంగా ఒగ్గు కథలంటే తెలంగాణ ప్రజలకు చాలా ఇష్టమని తెలుసుకున్న నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు నర్ర సతీష్ యాదవ్ బృందం చే ఒగ్గు కథ పాట ను ఆదివారం రోజున చెప్పించడం జరిగింది.నర్ర సతీష్ యాదవ్ సామాన్య జనాల మనసుకు అతుక్కు పోయే విధంగా ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రత్యేకతలను ఒగ్గు కథ రూపంలో వివరించడం జరిగింది. అదేవిధంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ఆ పాఠశాల యొక్క ప్రత్యేకతలను తల్లిదండ్రులకు ఒగ్గు కథ పాట ద్వారా తెలియ చేయడం జరిగింది. ఇప్పుడు ఈ ఒగ్గు కథ పాట ఉపాధ్యాయ గ్రూపులలో మరియు గ్రామాల గ్రూపు లలో వాట్సాప్ లో చెక్కర్లు కొడుతున్నది. సామాజిక మాధ్యమాల ద్వారా బడిబాటను ప్రచారం చేస్తున్న చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందమును,ఒగ్గుకథ కళాకారుడు నర్ర సతీష్ యాదవ్ ను మరియు అతని బృందాన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న కృషిని నడికుడ మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు అభినందించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతుల అవగాహన సదస్సు..

### ముఖ్య అతథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి





పరకాల రూరల్ మే 5 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెంకటాపురం గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"రైతుల అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు, రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, సాగుఖర్చును తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలు వినియోగం ,రైతు సోదరులకు రసీదులను భద్రపరుచుకోవడం ,పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు ,చెట్లను పెంచడం, సాగునీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించడం జరిగింది .వీటితో పాటుగా వెంకటాపూర్ గ్రామంలోని వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ . రాజు ,డాక్టర్ .స్వాతి, వ్యవసాయ విస్తరణాధికారులు కాటంరాజు, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, వెంకటాపూర్ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు సమ్మర్ క్యాంప్..

### విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు....

కేసముద్రం, మే 5 ,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పక్షాన కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు మే 6వ, తేదీ నుండి 20 వరకు (15 రోజులు), ఉదయం 8.00 గంటల నుండి 10:30 వరకు వేసవి శిక్షణా తరగతులు (సమ్మర్ క్యాంప్ ) నిర్వహించ నున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో 1 ఇండోర్ గేమ్స్ ,2 ఆటలు, పాటలు,3 స్పోకెన్ ఇంగ్లీష్, స్కిల్స్, 4 బేసిక్ మ్యాథమెటిక్స్ స్కిల్స్,5 సైన్స్ ఎక్స్పెరిమెంట్స్ ,6 డ్రాయింగ్ స్కిల్స్ అండ్ కాంపిటీషన్,7 క్రాఫ్ట్ (కుట్లు, అల్లికలు) 8 కమ్యూనికేషన్ స్కిల్స్,9 డాన్స్ ,10 వాలీబాల్ , షటిల్ గేమ్స్ తదితర కార్యక్రమాలతో పాటు ఇతర కొత్త కార్యక్రమాలు సైతం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మండలంలో 1వ,తరగతి నుండి 10వ, తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబందించిన ఏ విద్యార్థిని,విద్యార్థులు అయినా ( తమ తల్లిదండ్రుల అనుమతితో) సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ సమ్మర్ క్యాంపులో 1 ఆటలు ఆడడానికి ఆట వస్తువులు ఇవ్వబడునని, 2 ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కోసం డ్రాయింగ్ పేపర్లు, పెన్సిల్లు, కలర్స్ మొదలగునవి ఉచితంగా ఇవ్వబడునని,3, ఇంగ్లీషు ,మ్యాస్, సైన్స్ స్కిల్స్ నేర్చుకోవడం కోసం ఒక నోటు పుస్తకం ఒక పెన్ను ఉచితంగా ఇవ్వబడునని,4 ఉచితంగా స్నాక్స్ ప్రతిరోజు ఇవ్వడం జరుగుతుందని,5 ఉచితంగా మినరల్ వాటర్ ఇవ్వడం జరుగుతుందని,6 టివీ (ఐ ఎఫ్ పి)ద్వారా నైతిక విలువలు నేర్పబడునని,సమ్మర్ క్యాంపులో 100 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించబడునని విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తెలిపారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కలెక్టర్ ను వేడుకుంటున్న మాజీ సర్పంచ్







### అధికారుల ఒత్తిళ్ల వల్లనే గ్రామంలో అభివృద్ధి పనులు చేశాం..

### బిల్లుల కోసం వస్తే జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం..

నడికుడ మే 5 మేజర్ న్యూస్ సూర్య: గత ఐదు సంవత్సరాల క్రితం నడికుడ గ్రామ ప్రథమ పౌరుడిగా గెలుపొంది గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ జిల్లా మండల అధికారుల బలవంతంతో మనోవేదనకు గురి చేస్తూ ఉంటే గ్రామం అభివృద్ధి చేయడానికి అప్పులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని నడి కూడ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రావు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు వినతి పత్రం అందజేసి రెండు చేతులు జోడించి వెంటనే చేసిన అభివృద్ధి పనుల నిధులు చెల్లించాలని వేడుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ నడికుడ గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేసి అహర్నిశలు కృషిచేసి పదవీకాలం ముగిసి రెండేళ్లకు దగ్గరికి వస్తున్న చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలి అని ఎన్నిసార్లు వేడుకున్నా రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా కూడా పట్టించుకోవడం లేదు అని అన్నారు. చేసిన పనుల బిల్లులు చెల్లించాలని సోమవారం జిల్లా కలెక్టర్ రేట్ లో కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి వేడుకుంటు ఆవేదన వ్యక్తం చేస్తుంటే పోలీసువారితో బయటికి తోసేయడం జరిగిందని మాజీ సర్పంచులు చేసిన తప్పు గ్రామాలు అభివృద్ధి చేయడమే తప్ప అని ఈ అధికారులు ఒత్తిళ్ళ వల్లే ఈ అభివృద్ధి చేయడం జరిగిందని అధికారులే పట్టించుకోకపోతే మా బతుకులు మరణమే శరణ్యమా అని నడి కూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు మీడియా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు

# చౌటుపర్తి. ధర్మారం. గ్రామాలలో భూభారతి రెవిన్యూ గ్రామసభలు..






### మొదటిరోజు భూ సమస్యలపై 104 దరఖాస్తుల స్వీకరణ..

నడి కూడ మే 5 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు ఆర్ ఓ ఆర్ చట్టం కింద నడికుడ మండలాన్ని ఎంపిక చేయగా సోమవారం చౌటుపర్తి ధర్మారం గ్రామాలలో రెవిన్యూ ఉన్నతాధికారులు రెండు టీములుగా ఏర్పడి గ్రామాలలో భూభారతి రెవెన్యూ గ్రామసభలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. రెవిన్యూ గ్రామ సభలలో గ్రామాలలో భూ సమస్యలు రిజిస్ట్రేషన్ ల సమస్యలు ఒకరి మీద ఒకరి భూమి ఎక్కిన సమస్యలు పట్టా గాని భూమి సమస్యలు 104 మంది రెవిన్యూ గ్రామ సభలలో రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తహసిల్దార్ నాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మొదటిరోజు భూభారతి పైలట్ ప్రాజెక్ట్ ఆర్ఓఆర్ చట్టం పై నడికుడ మండలంలోని రెండు గ్రామాలలో రెవిన్యూ గ్రామ సభలు విజయవంతంగా జరిగాయని రెండవ రోజు ముస్తాలపల్లి సర్వాపూర్ గ్రామాలలో రెవిన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రైతులు ఈ సువర్ణ అవకాశం సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఈ దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు మరియు గ్రామస్తులు పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి!
-ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం!
-కర్రెగుట్టల నుండి బలగాలను వెనక్కి రప్పించాలి!
-కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు!
-ప్రజా సంఘాల నాయకులు జేఏసీ మాదాసి సురేష్,తెలంగాణ కొమురయ్య!



ఆత్మకూరు , మే 05 మేజర్ న్యూస్( సూర్య)మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిరియాల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా,ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు.మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.మావోయిస్టులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని కర్రెగుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ ప్రాణాల హననాన్ని ఆపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మిర్యాల కుమార్, పులిచేరు పైడి,అమ్ముల అశోక్ యాదవ్,చెన్నబోయిన పవన్ యాదవ్,గడ్డం స్వామి, గుండెబోయిన మొగిలి,వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## “ఆపరేషన్ కగార్” ను వెంటనే ఆపాలి..!





### మావోలతో చర్చలు లేవనడం అధికార వ్యామోహానికి నిదర్శనం
### రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి పాలన
### సీపీఐ 8వ మండల మహాసభలో చాడ వెంకటరెడ్డి

భీమదేవరపల్లి, మే 05(మేజర్ న్యూస్ సూర్య):ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను తక్షణమే ఆపివేయాలని, మావోలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో సీపీఐ పార్టీ 8వ మండల మహాసభలను నిర్వహించారు. ఈ సభలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న చాడ వెంకటరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండించారు. బండి సంజయ్ మాటలతో ఆలోచనలు.. ఆకాశానికి అంటుతున్నాయని, కూట్లె రాయి తీయనోడు.. ఏట్లె రాయి తీత్తడా అంటూ ఎద్దేవా చేశారు. మావోలతో చర్చలు లేవనడం అధికార వ్యామోహానికి నిదర్శనమని, చర్చలు లేకుండా ఏ సమస్య పరిష్కారం కాదన్న విషయాన్ని బండి సంజయ్ తెలుసుకోవాలని హితువు పలికారు. వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి దండకారణ్యంలో శాంతిని నెకొల్పాలని కోరారు.రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి పాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతుల్లో బిజెపి వ్యవహరిస్తుందని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని ఆరోపించారు. ఆర్టికల్ 370 రద్దుచేసి జమ్ము కాశ్మీర్ ను రెండు ముక్కలుగా చేసిన కేంద్ర ప్రభుత్వం, మార్క్సిజాన్ని అంతం చేసేందుకు చూస్తుందన్నారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఉగ్రవాద అంతమే.. ప్రపంచ శాంతికి మూలమన్నారు. ప్రపంచ దేశాలు ఉగ్రవాద అంతానికి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనను పక్కాగా నిర్వహించాలని, తెలంగాణలో నిర్వహించినట్లుగా, దేశంలో నిర్వహించి కులాల లెక్కలు తేల్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, నాయకులు ఊట్కూరి రాములు, లక్ష్మణ్, మంచాల రమాదేవి, కొంగల రామచంద్రారెడ్డి, రవి, ఆదరి రమేష్, జుర్రు సంపత్, కుమారస్వామి, మమత, బాబు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తాం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ దయాకర్



పాలకుర్తి మే 05 మేజర్ న్యూస్ (సూర్య)ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళతామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కలిసి 2025 ట్రైబల్ జర్నలిస్టుల డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రైబల్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా పథకాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలులో తమ నియోజకవర్గాల పరిధిలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టులు ధరావత్ అశోక్ నాయక్, గుగులోతు దేవోజి నాయక్ పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన చల్లా..





పరకాల రూరల్ మే 5 మేజర్ న్యూస్ సూర్య:పరకాల మండలం వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి విజేందర్ రావు తల్లి ప్రమీల ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం వారి కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం మృతురాలు ప్రమీల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు ఎడ్డే బాబురావు కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బాబురావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తొర్రూరుమే 5 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణ కేంద్రంలోని శారద హైస్కూల్ లో 2003-04బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం సోమవారం పట్టణ కేంద్రంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ 22 సంవత్సరాల నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.

ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు శారద హై స్కూల్ హెచ్ఎం టి.శారద లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు,కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఫంక్షన్ హాల్ మొత్తం ఒక పండగ వాతావరణం నెలకొంది.ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు లచ్చయ్య ఆరోగ్యం మెరుగుపడాలి

### అబ్బాయి పాలెం లో పరామర్శించిన అధికారులు





మరిపెడ,మే 05,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ జిన్న లచ్చన్న ఆరోగ్యం త్వరగా మెరుగు కావాలని మహబూబాబాద్ జిల్లా మరిపెడ సబ్ డివిజన్ వ్యవసాయ సహాయక సంచాలకు (ఏడిఏ) వి.విజయచంద్ర ఆకాంక్షించారు.సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న జర్నలిస్ట్ జిన్న లచ్చన్నను వ్యవసాయ శాఖ అధికారి భూక్య వీరా సింగ్ కలిసి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసేవలో అంకితమై పనిచేసే వ్యక్తి అనారోగ్యానికి గురి కావడం బాధాకరమన్నారు.వారు త్వరగా కోలుకోవాలని కోరారు.

**అంబేద్కర్ పూలే మహాజనసంఘంపరామర్శ**

విధి నిర్వహణలో భాగంగా గత నెల తొమ్మిదిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చన్నను అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, జిల్లా నాయకుల బృందం తో కలిసి సోమవారం పరామర్శించారు.వారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ మహాజన సంఘం నాయకులు చింత దిలీప్, వెంకన్న, అనిల్, పాత్రికేయులు రమేష్ తదితరులు ఉన్నారు.

# అవినీతికి పాల్పడితే తాటతీస్తా..





**- అర్హులకే పథకాలు అందించాలి**

**- ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత పాటించండి**

**- పదవులు కాదు ప్రజాసేవే శాశ్వతం**

**- స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావాలి**

**- గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**

**- కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుంది:రవళి రెడ్డి**

**- రెడ్యానాయక్ శకం ముగిసింది:పొట్ల నాగేశ్వరరావు**

మరిపెడ,మే 05,మేజర్ న్యూస్(సూర్య):ప్రజా సంక్షేమ పథకాల్లో అవినీతికి పాల్పడితే తాటతీస్తానని,గత ప్రభుత్వంలో మాదిరిగా అక్రమాలకు పాల్పడితే తన వారైనా ఎవరైనా శిక్షకు అర్హులేనని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ హెచ్చరించారు. గ్రామీణ స్థాయిలో ఇందిరమ్మ కమిటీ చురుకుగా పనిచేయాలి,మహిళను అర్హులకు అందించే బాధ్యత సక్రమంగా నిర్వర్తించాలన్నారు.

సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి పార్టీ పరిశీలకులు పొట్ల నాగేశ్వరరావు,రవళి రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నరలోనే ప్రజా రంజక సంక్షేమాలు అందించిందని, నిరుపేదలకు పథకాలు అందించడంలో రైతులకు చేయూతనియటంలో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. ప్రజల కోసం ఎంత చేస్తున్న మన ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని దిశా నిర్దేశం చేశారు.ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఇవ్వాలని లక్ష్యంతోటే ప్రభుత్వం పని చేస్తుందని,నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి చేరే విధంగా కృషి చేసే బాధ్యత పార్టీకి చెందిన అందరి పైన ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలలో పాల్పడితే ఎవరిని క్షమించే ప్రసక్తే లేదన్నారు.నా వీపు మీద కొట్టిన భరిస్తా కానీ పార్టీకి ద్రోహం చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో అక్రమాలకు ఎలాంటి స్థానం లేదని ప్రజల కోసం పార్టీ కోసం పనిచేసే వారికి ఎప్పుడు అండదండగా ఉంటుందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలని సూచించారు.ఏ వ్యక్తిని కూడా తక్కువ అంచనా వేయొద్దన్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్న వాళ్ళని మన బాటలోకి తీసుకోరావడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు.డోర్నకల్ నియోజకవర్గానికి సేవ చేయడంలో నాకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నానని అన్నారు. సోషల్ మీడియాలో యువత చురుకుగా పనిచేయాలని, ప్రతిపక్షాలు చేసే విమర్శలను సమయానసారంగా తిప్పి కొట్టాలన్నారు.నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తనపై వచ్చిన కథనాలను ఎందుకు తిప్పి కొట్టలేకపోయారని ప్రశ్నించారు.పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయడానికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు.పదవులు శాశ్వతం కాదని ప్రజాసేవ శాశ్వతం అని,పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది అన్నారు. గత ఎన్నికల్లో ఒక తాటిపై నడిచి తనను భారీ మెజారిటీతో గెలిపించిన నాయకులు కార్యకర్తలు వచ్చే స్థానిక ఎన్నికల్లోనూ కలిసికట్టుగా పనిచేసి 172 కు 172 గ్రామపంచాయతీలను కైవసం చేసుకునేలా పని చేయాలన్నారు.

**కష్టపడ్డ వారికి గుర్తింపు: రవళి రెడ్డి**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తింపు లభిస్తుందని సర్వసభ్య సమావేశ అబ్జర్వర్ రవళి రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి బూత్ స్థాయి మండల స్థాయి బ్లాగ్ కాంగ్రెస్ మహిళ సంఘాలు యూత్ సంఘాలు అన్ని ఉంటాయని వాటిని గుర్తించి సముచిత స్థానం కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అన్నారు.

**రెడ్యా నాయక్ అధ్యయనం ముగిసింది: పొట్ల నాగేశ్వరరావు**

డోర్నకల్ నియోజకవర్గంలో రామసాయం సురేందర్ రెడ్డి గిరిజన నాయకున్ని గుర్తించి అనే వ్యక్తికి నాలుగు పర్యాయలుగా అసెంబ్లీలో కూర్చోబెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. నేటితో ఆయన అధ్యయనం పేజీ ముగిసిపోయిందన్నారు.

**మండల నాయకులను గుర్తించాలి:పెండ్లి రఘువీరారెడ్డి**

గత 10 సంవత్సరాలుగా పార్టీని భుజాల మీద వేసుకొని,కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శాసనసభ్యుల గెలుపు కోసం కృషి చేయడంలో మండల నాయకులు ఎంతో కృషి చేశారని మరిపెడ మండల అధ్యక్షుడు పెల్లి రఘువీరారెడ్డి అన్నారు. అలాంటి వారికి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ ముందుకు రావాలని సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన పొట్ల నాగేశ్వరరావు,రవళి రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం వైస్ ఛైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, మండల నాయకులు షేక్ అఫ్జల్,బోర గంగయ్య,శ్రీపాల్ రెడ్డి,రాధ బాయి,నూకల శ్రీ రంగారెడ్డి,డాక్టర్ అనిల్, వెన్నం శ్రీకాంత్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు విజయ్ నాయక్,మరిపెడ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నరేష్,ఉపాధ్యక్షులు సురేష్, ఆరు మండలాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఇష్టారాజ్యం
## లబ్ధిదారుల ఎంపికలో అనర్హులకు చోటు
## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి కాంతారావు



భీమదేవరపల్లి, మే 05(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, లబ్ధిదారుల ఎంపికలో అనర్హులకు చోటు కల్పిస్తున్నారని యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి కాంతారావు ఆరోపించారు. సోమవారం మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో నిరుపేదలకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇండ్లను, కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు కేటాయిస్తున్నారని అన్నారు. గ్రామానికి చెందిన ఓ బిఆర్ఎస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సృష్టించి, గ్రూప్ రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అనర్హులను ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించినందుకే తమను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారని, ఇది వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకుడి అండదండలతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని విమర్శించారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగే అక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెల్లంపల్లి రాజయ్య (షర్డక్), అంబాల రాజ్ కుమార్, జక్కుల మచ్చ గిరి, ఇల్లందుల శ్రీకాంత్, గడిపె బిక్షపతి, చుంచు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మార్కుల ప్రభంజనం
## విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన జక్కుల రవీందర్




కాజీపేట మే 5 మేజర్ న్యూస్ (సూర్య) 2024-2025 విద్యా సంవత్సరంలో సోమిడి గ్రామ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో కాజీపేట మండలంలోని టాపర్గా 600/539 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ సోమిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చేరుకుని మొదటి స్థానంలో నిలిచిన మెరుగు మానస ను అలాగే508, 487, 457 మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జక్కుల రవీందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వీరుని చూసి పూర్తిగా తీసుకొని ఇంతకంటే ఎక్కువ మార్కులు సాధించే విధంగా కృషి, పట్టుదలతో, శ్రద్ధతో చదువులో ముందుండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సోమిడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శోభ ఉపాధ్యాయులు పి సదానందం, ఎండి హుస్సేన్, కే సోమయ్య, ఎం గణపతి, సిహెచ్ శ్రీలత, ఏ హరీష్, ఎస్ పున్నమ్చుందర్ పాల్గొన్నారు.

# కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.






## పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం
## పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు
## బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు
## బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలు
## బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే
## ఆ బలంతోనే సోషల్ మీడియాను పెట్టుకుని కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు
## బీఆర్ఎస్, బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి
## 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలు సిఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పరిష్కారం
## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

పాలకుర్తి మే 05 మేజర్ న్యూస్ (సూర్య)కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూభవిష్యత్తులో ఎలాంటి పదవులైన ముందుగా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు చేశారన్నారు. అయినప్పటికీ ఆ అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని ఎంపీ తెలియజేసారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అప్పుల కుప్పకి రాష్టనికి ఇప్పుడు ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే అని ఆ బలంతోనే సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలను రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇప్పుడు పరిష్కరించుకుంటున్నామని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే సాధ్యమైందని ఎంపీ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, రైతులకు 2 లక్షల దాకా రుణమాఫీ వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కో సైనికుడిలా పని చేయాలని అన్నారు. పాలకుర్తి శాసన సభ్యురాలు నాకు అత్యంత ఆత్మీయురాలని ఎంపీ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చంద్రారెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అబ్జర్వర్లు అద్దంకి దయాకర్ రావు, బక్కిని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్లు నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమిర్ అలీ ఖాన్, రవిచంద్ర మరియు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత సూచనలు పాటించాలి : డిఈ సామ్యా నాయక్

భీమదేవరపల్లి, మే 05(మేజర్ న్యూస్ సూర్య):విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రత సూచనలు పాటించాలని హనుమకొండ రూరల్ డిఈ సామ్యా నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో ఏర్పాటు చేసిన విద్యుత్ భద్రత వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్షాలతో, ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాల వలన తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగి పడిన స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది వినియోగదారుల విషయంలో తీసుకోవలసిన చర్యలు ముందు జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ లు రాజేశ్వరరావు, వంశీకృష్ణ, ఏఈ లు లక్ష్మణ్ నాయక్, సుధాకర్, రాములు, సంపత్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## మెపా కొత్తగూడ మండలకమిటీ ఎన్నిక అధ్యక్షులు గా అల్లాడి రాజు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి గా హంస వెంకటనారాయణ ఉపాధ్యక్షుడిగా చొప్పరి కుమార్. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్.









కొత్తగూడ మే 05 మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు దుండి అశోక్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోమెపా( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై “మెపా” కొత్తగూడ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా వేలుబెల్లి గ్రామానికి చెందిన అల్లాడి రాజు ముదిరాజ్ ను, ప్రధాన కార్యదర్శిగా పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన హంస వెంకట నారాయణ ముదిరాజ్,ను,ఉపాధ్యక్షులుగా చొప్పరి కుమార స్వామి, ముదిరాజులను ఏకగ్రీవంగా ఎంపిక చేసి రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాలుఇవ్వడంజరిగింది.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ,ముదిరాజ్ ల హక్కుల కోసం మెపా కృషి చేస్తుందని,విద్య ఉద్యోగ సాధికారత కోసం మెపా ను స్థాపించమని ఇందులో ప్రతి ముదిరాజ్ భాగస్వామ్యం కావాలని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.ఈ ఎన్నికకు సహకరించిన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ కు,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోక్, ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ.. మండలంలో ప్రతి గ్రామంలో ముదిరాజ్ ల అభివృద్ధి , ఐక్యత కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా నాయకులు బొల్ల బోయిన యాకాంబరం ,కొక్కు సంపత్, గుంటుక నరేష్,చాగంటి అశోక్, అర్వపల్లి వీరన్న ,నారాయణ లతో పాటు ముదిరాజ్ కుల బంధువులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ కరాటే పోటీలకు కోచ్ గా ఎంపికైన ప్రవీణ్



భీమదేవరపల్లి, మే 05(మేజర్ న్యూస్ సూర్య):మలేషియాలోని ఐపో నగరంలో ఈనెల 9 నుంచి 12 వరకు అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు టీం కోచ్ గా మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన మాడుగుల ప్రవీణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే కరాటే పోటీలకు కోచ్ గా ఎంపికైన ప్రవీణ్ ను స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్, మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు అభినందించారు.

# శ్రీ వెంకటేశ్వర చిందు యక్షగానం సంఘం 2వ వార్షికోత్సవ వేడుకలు





### ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి మే 05 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో, శ్రీ వెంకటేశ్వర చిందు యక్షగానం సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రెండో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని ప్రాచీన కళారూపాల్లో యక్షగానంకు ప్రత్యేక స్థానం ఉంది. మన సంస్కృతి, జానపద సంపదను రక్షించుకోవడానికి, తద్వారా భావితరాలకు అందించడానికి ఇలాంటి కళా కార్యాచరణలు ఎంతో అవసరం. ప్రభుత్వం ఈ కళల అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తోంది. శ్రీ వెంకటేశ్వర చిందు యక్షగానం సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమైనవి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు మరింత సహకారం అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు.అలాగే, కళలు సజీవంగా ఉండాలంటే సమాజం నుంచి సహకారం అవసరం అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.కళారంగంలో విశిష్ట సేవలందించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయా గారిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయా సేవలను గుర్తు చేస్తూ ఆమె మాట్లాడుతూ సమ్మయా చేసిన కృషి ఈ తరం కళాకారులకు ఆదర్శంగా నిలుస్తుంది. ఆయనకు అందించే ఈ సన్మానం, తెలంగాణ రాష్ట్రం తరపున ఒక గౌరవ సూచికగా భావించాలి” అని కొనియాడారు.ఈ వేడుకల్లో పలు ప్రాంతాల నుండి వచ్చిన సంస్థ సభ్యులు, కళాకారులు, సంస్కృతిక ప్రేమికులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, పత్రికా సంస్థల ప్రతినిధులు, మరియు పలువురు ఆహ్వానిత అతిథులు పాల్గొన్నారు. యక్షగానం ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల సత్కారాలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరావు,భూమా రంగయ్య, పోగు శ్రీనివాస్, మాదాసు హరీష్,భాస్కర్ లు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పోలీసు విధులు నిర్వహించాలి

### నూతన ప్రొబేషనరీ ఎస్ఐ జిల్లా రాజేందర్ కు పలు సూచనలు

### పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి



: దేవరుప్పుల మే 05 మేజర్ న్యూస్ (సూర్య):
పోలీసు ఉద్యోగాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా, వినయంగా మెలగాలని పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ సిపి ఉత్తర్వుల మేరకు దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఒక నెల రోజుల శిక్షణ నిమిత్తం ఆదివారం రిపోర్ట్ చేసిన నూతన ప్రొబేషనరీ ఎస్ఐ జిల్లా రాజేందర్ కు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు సంబంధించిన విధులు, బాధ్యతలు ఎలా నిర్వర్తించాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేసులు చేదించడంలో మెలకువలు దస్త్రాల పరిశీలన స్టేషన్ బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహించేటప్పుడు సమర్థవంతంగా, చట్టపరంగా వ్యవహరించడం చాలా ముఖ్యమని ప్రజల నుండి సమాచారం సేకరించడం, కేసులను నమోదు చేయడం, దర్యాప్తు చేయడం, నిందితులను పట్టుకోవడం, కోర్టుకు సమర్పించడం వంటి పనులు ఉంటాయని విధి నిర్వహణలో చట్టాలను బాగా తెలుసుకోవాలని ప్రజలతో మంచి సంబంధం కలిగి ఉండాలని కేసులను దర్యాప్తు చేసేటప్పుడు సమర్థవంతంగా ఆధారాలను సేకరించి నిందితులను పట్టుకోవాలని ఏదైనా సందేహం ఉంటే మీ ఉన్నతాధికారులను సంప్రదించాలని ఫిర్యాదారులతో సులభమైన భాషలో మాట్లాడాలని ప్రతి రోజు మీ డ్యూటీ రిపోర్టును సమర్పించాలని సిఐ మహేందర్ రెడ్డి పలు సూచనలు ఇచ్చారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోండి...

### మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోండి...

మహబూబాబాద్ మే 5 మేజర్ న్యూస్ (సూర్య)మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలల ప్రవేశాల చివరి తేదీ 12 మే 2025 అని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా కన్వీనర్ బియ్యాని సుజాత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు మొదటి స్థానంలో విజయదుందుబి మోగించినందుకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పదవ తరగతి,ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు పై చదువుల కోసం ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరం జనరల్ వొకేషనల్ కోర్సుల అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని, ఎం జె పి స్కూల్ లలో చదివిన విద్యార్థులు కేవలం వారి పాఠశాల ప్రిన్సిపల్ కు దరఖాస్తు ఇస్తే సరిపోతుందన్నారు.
ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలనీ, అలాగే మిగతా విద్యార్థులు సంబంధిత వెబ్సైట్లో MJPTBCWREIS.telangana.gov.in , mjptbcwreis.ccg.gov.in లో అప్లికేషన్ చేసుకోవాలని కోరారు. ఈ అడ్మిషన్ల కోసం మే 12 వ తారీకు చివరి తేదీగా తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి బంగారు భవిష్యత్తు కోసం ఈ అవకాశం ఉపయోగించుకోవాలని తెలిపినారు.